నగరం ఎస్సైగా సురేష్



మామిడికుదురు: నగరం పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పీవీ ఎస్ఎస్ఎన్ సురేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన రాయవరం ఎస్సైగా పని చేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సురేష్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తానన్నారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి దానికి అనుగుణంగా ముందుకు వెళ్తానన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు సహకారం అందించాలని ఆయన కోరారు. కాగా ఇంత వరకు నగరం ఎస్సైగా పని చేసిన షేక్ జానీ బాషా కె.గంగవరం మండలం పామర్రు ఎస్సైగా బదిలీ అయ్యారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

- పాల్గొన్న రుడా చైర్‌పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి



రావులపాలెంలో క్లాక్ టవర్ పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న షర్మిలారెడ్డి, ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

రావులపాలెం: కొత్తపేట నియోజకవర్గంలో రుడా నిధులు రూ.4.08 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని రుడా చైర్‌పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి అన్నారు. సోమవారం రావులపాలెం మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను షర్మిలారెడ్డి, ఎమ్మెల్యే జగ్గిరెడ్డితో కలసి ప్రారంభించారు. మండలంలోని కొమరాజులంకలో రూ.50 లక్షలతో చెరువు సుందరీకరణ, వాకింగ్ ట్రాక్ పనులకు శంకుస్థాపన, అలాగే రావులపాలెం హైవే జంక్షన్ వద్ద క్లాక్ టవర్ ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేశారు. అదే గ్రామంలో దేవదాయ శాఖా నిధులు రూ.16.50 లక్షలతో పార్వతీ సమేత వీరేశ్వర స్వామి, శ్రీ, భూ సమేత జనార్దన స్వామి వారి దేవస్థానం ఆవరణలో నిర్మించనున్న కాలక్షేప మండపం పనులకు రుడా చైర్‌పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డితో కలసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే జగ్గిరెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ స్ఫూర్తితో రుడా పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. రుడా నుంచి ఆత్రేయపురం, నర్సిపూడి, గోపాలపురం చెరువులను సుందరీకరిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు రుడా నుంచి తోడ్పాటు అందిస్తున్న చైర్‌పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి, రుడా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, సర్పంచ్ కర్రి గోవిందకృష్ణారెడ్డి, రావులపాలెం ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొక్కా వెంకటలక్ష్మి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సాకా ప్రసన్నకుమార్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు కర్రి వీర్రెడ్డి, కోనాల రాజు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం

రావులపాలెం: వైఎస్సార్ సీపీ సారథ్యంలో ప్రభుత్వం ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు వివరించి, ప్రభుత్వ సేవల్లో ప్రజలకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు, మెరుగైన సేవలు అందించాలన్న లక్ష్యంతో ప్రతి గడపకు వస్తున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా సోమవారం రావులపాలెం సచివాలయం-2 పరిధిలో పర్యటించారు. జగ్గిరెడ్డి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి, ప్రజలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో చేసిన మంచి ఇది అని ధైర్యంగా చెప్పడానికి, ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలు చెబితే వాటిని పరిష్కరిరిస్తామన్నారు. పేద ప్రజల సంక్షేమానికి నడుం బిగించిన సీఎం జగన్‌ని మనందరం మళ్లీ గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

గ్రామంలో నూతనంగా నిర్మించిన పలు సీసీ రోడ్లను ఎమ్మెల్యే జగ్గిరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. స్థానిక అంబరు చరకా వద్ద రూ.90 లక్షలతో నిర్మించిన ఆర్అండ్‌బీ రోడ్డు, ఒకటో వార్డులో రూ.9 లక్షలతో నిర్మించి రెండు సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, ఎంపీపీ కేఎల్వీ నాగదేవి, సర్పంచ్ తాడేపల్లి నాగమణి, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సాకా ప్రసన్నకుమార్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు కర్రి వీర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చుక్కలతో సమరయోధుల చిత్రాలు



శ్రీనివాస్ గీసిన దేశ నాయకుల చిత్రాలు

మామిడికుదురు: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మామిడికుదురుకు చెందిన డ్రాయింగ్ టీచర్ వైట్‌నర్‌తో స్వాతంత్ర్య సమరయోధుల చిత్రాలను అద్భుతంగా తీర్చిదిద్దారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మహాత్మాగాంధీ, అల్లూరి సీతారామరాజు, బాలగంగాధర్ తిలక్, సుభాష్‌చంద్రబోస్, ఝాన్సీలక్ష్మీబాయి, చంద్రశేఖర్ ఆజాద్, వల్లభాయి పటేల్, భగత్‌సింగ్ చిత్రాలకు సజీవరూపం ఇచ్చారు. వైట్‌నర్‌తో శ్రీనివాస్ గీసిన చిత్రాలు అబ్బుర పరుస్తున్నాయి. శ్రీనివాస్ ప్రస్తుతం ఈదరాడ జెడ్పీ ఉన్నత పాఠశాల డ్రాయింగ్ టీచర్‌గా పని చేస్తున్నారు. అతడిని స్కూల్ హెచ్ఎం జి.సాయిబాబా, ఉపాధ్యాయులు అభినందించారు.

భావితరాల మనుగడకు మొక్కలు నాటాలి

అంబాజీపేట: భావితరాలు ఆరోగ్యవంతంగా మనుగడ సాగించడానికి మొక్కలు నాటాలని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి అన్నారు. గంగలకుర్రు గ్రామ పంచాయతీ వద్ద 'మన భూమి–మన దేశం'లో భాగంగా సర్పంచ్ కాండ్రేగుల శ్రీనివాసరావు అధ్యక్షతన సోమవారం మొక్కలు నాటి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఎంపీపీ, జెడ్పీటీసీ మాట్లాడుతూ భూసారం పెంపుదల, సహజ వనరులు వినియోగంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా నేల తల్లికి నమస్కారం, వీరులకి వందనం కార్యక్రమాన్ని పురస్కరించుకుని వాడ్రేవు వెంకటేశ్వర్లును సత్కరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎస్.సత్యవేణి, వీఆర్వో వక్కలంక నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, స్థానికులు పాల్గొన్నారు.

కొత్తపేటలో..

కొత్తపేట: స్వాతంత్ర్య స్ఫూర్తిని భావితరాలకు అందించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీపీ మార్గన గంగాధరరావు పిలుపునిచ్చారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మండలంలోని మోడేకుర్రులో నా భూమి–నా దేశం, నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమాలను సోమవారం నిర్వహించారు. సర్పంచ్ కుడుపూడి రామలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నాభూమి–నాదేశం స్తూపాన్ని ఎంపీపీ ఆవిష్కరించారు. అక్కడ దీపాలు వెలిగించి స్వాతంత్ర్య సంగ్రామంలో అమరులైన వీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఎంపీపీ మాట్లాడుతూ మహాత్మాగాంధీ నాయకత్వంలో ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం సాధించుకున్నామన్నారు. వారిని స్మరించుకోవడం భారత పౌరులుగా ప్రతి ఒక్కరి కర్తవ్యమన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకుడు కుడుపూడి వెంకటేశ్వరరావు, అధ్యక్షుడు, పంచాయతీ సెక్రటరీ శాంతి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కొత్త వ్యాపారాలతో పీఏసీఎస్‌ల బలోపేతం

కొత్తపేట: ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పీఏసీఎస్) ద్వారా కొత్త వ్యాపారాలు చేసి ఆర్థికంగా బలోపేతం చేయాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) చైర్‌పర్సన్ ఆకుల వీర్రాజు పర్సన్ ఇన్‌చార్జ్‌లకు సూచించారు. సోమవారం ఆయన స్థానిక పీఏసీఎస్‌ను సందర్శించారు. ఈ పీఏసీఎస్ పూర్వం 'ది కొత్తపేట కో ఆపరేటివ్ రూరల్ బ్యాంక్' గా నియోజకవర్గంలోని సగం విస్తీర్ణంలో రైతులకు రుణ సౌకర్యం కల్పించి సేవలందించిందని పర్సన్ ఇన్‌చార్జ్ ముసునూరి వెంకటేశ్వరరావు వివరించారు. ప్రస్తుతం సొసైటీ టర్నోవర్, రుణాలు, వ్యాపారం గురించి ఆరా తీశారు. అవకాశం ఉన్నంత వరకూ సొసైటీ ద్వారా కొత్త వ్యాపారాలు చేయాలని, రైతులకు ప్రజలకు వివిధ రూపాల్లో సేవలందించాలని సూచించారు. కొత్తగా ప్రవేశపెట్టిన రైతునేస్తం పథకం ద్వారా రైతులకు రుణ సౌకర్యం కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో డీసీసీబీ స్థానిక బ్రాంచ్ మేనేజర్ ఏఎస్‌వీ సత్యనారాయణ, సూపర్‌వైజర్ ఎస్.బాలగణేశ్వరరావు, పీఏసీఎస్ సీఈఓ జగతా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీని కలసిన ట్రస్ట్ బోర్డు పాలక వర్గం



ఎంపీ అనురాధకు స్వామి చిత్రపటం అందజేస్తున్న చైర్మన్ తదితరులు

మామిడికుదురు: అమలాపురం ఎంపీ చింతా అనురాధకు అప్పనపల్లి బాల బాలాజీ స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి పాలకవర్గం సోమవారం మర్యాద పూర్వకంగా కలిసింది. అల్లవరం మండలం మొగళ్లమూరులో ఎంపీ నివాసంలో జెడ్పీటీసీ కశిరెడ్డి అంజిబాబు ఆధ్వర్యంలో ట్రస్టు బోర్డు చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, పాలక వర్గ సభ్యులు చిట్టాల సత్తిబాబు, కొమ్ముల సూరిబాబు, గూటం శ్రీనివాస్ ఎంపీని కలసి ఆమెకు స్వామి వారి చిత్రపటం అందించి శాలువాతో సత్కరించారు. బాల బాలాజీ స్వామి దర్శనానికి రావాల్సిందిగా ఎంపీ అనురాధను ఆహ్వానించారు.

డీజీపీని కలసిన ఎమ్మెల్యేలు



డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డిని కలసిన ఎమ్మెల్యేలు వరప్రసాదరావు, చిట్టిబాబు

మామిడికుదురు: గుంటూరు జిల్లా మంగళగిరి డీజీపీ కార్యాలయంలో సోమవారం రాజోలు, పి.గన్నవరం ఎమ్మెల్యేలు రాపాక వరప్రసాదరావు, కొండేటి చిట్టిబాబు డీజీపీ కశిరెడ్డి రాజేంద్రనాథ్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. డీజీపీకి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రెండు నియోజకవర్గాల్లోని శాంతిభద్రతల సమస్యపై వారు కొద్దిసేపు చర్చించారు.

13వ వార్డుకు ముఖాముఖి పోటీ

అంబాజీపేట: మాచవరం పంచాయతీలో 13వ వార్డు ఉప ఎన్నికకు ఇరువురు అభ్యర్థులు పోటీలో ఉన్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి.మంగాదేవి తెలిపారు. వార్డు ఉప ఎన్నికకు నాలుగు నామినేషన్‌లు దాఖలు కాగా సోమవారం రెండు నామినేషన్‌లు ఉపసంహరించుకున్నారన్నారు. పెచ్చెట్టి బాలవేణి, మట్టపర్తి శ్రీవెంకటేశ్వరరావులు ముఖాముఖి పోటీలో ఉన్నారన్నారు. ఈ నెల 19న ఉప ఎన్నికలు నిర్వహిస్తామని అనంతరం లెక్కింపు, గెలిచినవారిని ప్రకటిస్తామన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులకు గుర్తులు కేటాయించామన్నారు.

భక్తి భావంతో మెలగాలి

అంబాజీపేట: దీక్షలో ఉన్నా లేకున్నా ప్రతి హిందువు భక్తి భావంతో మెలిగి సన్మార్గంలో పయనించాలని గురుభవానీలు దంగేటి సాయిబాబు, మల్లేశ్వరి, మానికిరెడ్డి పరమేశ్వరరావు, సుబ్బలక్ష్మి అన్నారు. మాచవరం శివారు వినాయక ఆలయ ప్రాంగణం వద్ద అంబాజీపేట జై భవాని సంక్షేమ సేవా సమితి సంఘం కన్వీనర్ మట్టపర్తి ఏసు, అధ్యక్షుడు కేతా సూర్యప్రకాశరావుల ఆధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించారు. వచ్చే విజయదశమి నాటి నుంచి 11 రోజుల వరకు భవాని, స్వాములకు, కార్తికమాసంలో భవాని, అయ్యప్ప దీక్షాధారులకు 41 రోజులు దాతల సహకారంతో భిక్ష పెట్టేందుకు ఏకగ్రీవంగా తీర్మానించారు. భవానీల సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించి భక్తి భావాన్ని మరింత పెంచాలన్నారు. అనంతరం గురువులను, భవానీ దీక్షాదారులను సమితి సంఘం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మట్టపర్తి దుర్గాప్రసాద్, గంగ్రోతు శ్రీనివాస్, తేతలి సుబ్బిరెడ్డి, చిన్ని భవాని తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి రాజోలు కమిటీ ఎన్నిక

రాజోలు: మతాలు, కులాలు మధ్య చిచ్చుపెట్టే పార్టీలను గద్దె దించాలని ఇండియా కూటమి నాయకులు పేర్కొన్నారు. సోమవారం రాజోలు అంబేడ్కర్ కమ్యూనిటీ హాలులో సీపీఐ నాయకుడు గెడ్డం ప్రభాకర్‌రావు, ఆమ్ ఆద్మీ నాయకుడు నల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. నియోజకవర్గ కన్వీనర్‌గా నల్లి శ్రీనివాస్, కో-కన్వీనర్లుగా దేవ రాజేంద్రప్రసాద్, తోటే ప్రతాప్‌లు ఎన్నికయ్యారు.

నాణ్యమైన భోజనం పెట్టాలి

అంబాజీపేట: ప్రభుత్వ జెడ్పీ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు పెట్టే భోజనం నాణ్యత కలిగి ఉండాలని లేని పక్షంలో శాఖాపరమైన చర్యలకు సిఫారసు చేస్తామని ఆహార కమిషన్ సభ్యుడు జక్కంపూడి కిరణ్ అన్నారు. భోజనం బాగా లేదని వాట్సాప్ గ్రూప్‌లలో ఫిర్యాదులు రావడంతో ముక్కామల జెడ్పీ హైస్కూల్‌ను సోమవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో భోజనాన్ని పరిశీలించారు. 5 నెలలుగా నిల్వ ఉన్న 21 బియ్యం బస్తాలను గుర్తించి వాటిని తక్షణమే మార్చి కొత్త స్టాక్ తీసుకోవాలని ఎంఈఓకు తెలియజేశారు.

వరదలు తగ్గిన వెంటనే వంతెన పనులు ప్రారంభం

పి.గన్నవరం: ఊడిమూడిలంక, జి.పెదపూడిలంక గ్రామాల ప్రజల కోసం వశిష్ట నదిపై వంతెన నిర్మాణ పనులను వరదలు తగ్గిన వెంటనే ప్రారంభిస్తామని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు తెలిపారు. ఈ ప్యాకేజీలో భాగంగా ముందుగా రూ.2.5 కోట్లతో ప్రధాన పంట కాలువపై నిర్మిస్తున్న వంతెన పూర్తి కావచ్చింది. ఈ పనులను చిట్టిబాబు సోమవారం పరిశీలించి పలు సూచనలిచ్చారు. ఏడాదిన్నరలోగా నదిపై వంతెన పూర్తి చేస్తామని చిట్టిబాబు అన్నారు.


గ్రామాభివృద్ధికి కృషి చేద్దాం

ఆలమూరు: భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని సర్పంచ్ గుణ్ణం రాంబాబు అన్నారు. మండలంలోని గుమ్మిలేరులో సోమవారం ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన నాభూమి–నాదేశం కార్యక్రమానికి ఎంపీడీఓ కె.జాన్‌లింకన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు, సారవంతమైన నేలను అందించడంతో పాటు పుడమి తల్లిని, పర్యావరణాన్ని కాపాడే బాధ్యత మన అందరి పైనా ఉందన్నారు. 'నా భూమి–నా దేశం' శిలా ఫలకాన్ని పంచాయతీ కార్యదర్శి కె.మోక్షాంజలి, సర్పంచ్ రాంబాబు, ఎంపీడీఓ జాన్‌లింకన్ కలసి ఆవిష్కరించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. వీఆర్వో దార్ల అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

పిచ్చికుక్క స్వైర విహారం

మలికిపురం: మండలంలోని గొల్లపాలెంలో సోమవారం పిచ్చికుక్క స్వైర విహారం చేసింది. గ్రామంలోని వారిని భయభ్రాంతులకు గురి చేసింది. 15 మందిని ఆ కుక్క గాయపరిచింది. గాయపడిన వారిని రాజోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా చివరికి గ్రామస్తుల చేతిలో ఆ కుక్క హతమైంది.

రాజోలు సీఐగా గోవిందరాజు



రాజోలు: స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఆర్.గోవిందరాజును నియమిస్తూ సోమవారం పోలీస్‌శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రేంజ్ వీఆర్‌లో ఉన్న ఆయన రాజోలు సీఐగా బాధ్యతలు చేపట్టారు. గతంలో గోవిందరాజు రాజోలు ఎస్సైగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం రాజోలు సీఐగా ఉన్న శేఖర్‌బాబును రేంజ్ వీఆర్‌కు రిపోర్టు చేయాలని డీఐజీ ఆదేశించారు.

ప్రజల మన్ననలు అందుకున్నారు

మామిడికుదురు: విధి నిర్వహణలో బాధ్యతలు సక్రమంగా నిర్వహించిన వారు ప్రజల మన్ననలు అందుకుంటారని దీనికి నిదర్శనం ఎస్సై షేక్ జానీబాషా అని సీఐ డి.ప్రశాంత్‌కుమార్ పేర్కొన్నారు. నగరం ఎస్సైగా పని చేసి కె.గంగవరం మండలం పామర్రు ఎస్సైగా బదిలీ అయిన షేక్ జానీబాషా దంపతులను శనివారం రాత్రి నగరం పోలీస్ స్టేషన్‌లో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కశిరెడ్డి అంజిబాబు, మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షులు అడబాల తాతకాపు, నెల్లి దుర్గాప్రసాద్, కొమ్ముల రాము, చిట్టూరి రామకృష్ణ, ఎస్సైలు, వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు.